


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జూన్ 19, 2026 | సంపుటి : 2 | సంచిక : 247 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

» పేదల జోలికి వెళ్లకుండా..కబ్జాదారుల భరతం పడుతోంది

» హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం

- ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది
- మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం
- గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం
- మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి



2లో..

**రంగారెడ్డి,జూన్18 :** ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.



# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం
- జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్,జూన్18 :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

2లో..




2 లో

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

- నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్
- కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు
- ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ

**న్యూఢిల్లీ,జూన్18 :** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది.

# పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

- కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



**కరీంనగర్,జూన్ 18 :** ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు.

మిగతాద్ది 2 లో



# పార్టీ లైన్ దాటితే క్షమించేది లేదు

» ఎంతటి వారైనా పార్టీకి కట్టుబడి ఉండాల్సిందే » క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి

**హైదరాబాద్,జూన్18 :** ఎంతటి వారైనా సరే వారి వ్యక్తిగత సమస్యలను పార్టీపై రుద్ద వద్దని నేతలకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేకుంటే రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని నేతలకు ఆయన సూచించారు.

2 లో

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ముషాయిరా
- వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం
- కొత్త స్మశాన వాటికల స్థల సేకరణపై కలెక్టర్లకు ఉత్తర్వులు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి
- సమావేశానికి హాజరైన మంత్రి హజారుద్దీన్ కార్పొరేషన్ చైర్మన్లు



**హైదరాబాద్,జూన్ 18:**

మిగతాది 2లో



2 లో

# నిరుద్యోగలును మోసం చేసిన రేవంత్

» ఉద్యోగాల పేరుతో ఆశపెట్టి చేతులెత్తారు

» జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**వరంగల్,జూన్18 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థి, నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి చే ప్రత్యేకంగా రూపొందించిన యాపస్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గండ్ర రమణా రెడ్డి చేతుల మీదుగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని శాఖల్లో కలిపి లక్షా 67 వేల ఉద్యోగాలు ఇచ్చింది. పరోక్షంగా ప్రయివేటు రంగంలో స్వాతంత్ర్య భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగాలు కల్పించారన్నారు.

2లో..



# హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

- నేడు ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్

**హైదరాబాద్,జూన్ 18:** నగరంలో జనసేన తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు మల్కాం చెరువు సమీపంలోని పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు.

2లో..

# నీట్ ఎగ్జామ్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం

రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,జూన్18 :** నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు . జూన్ 21న జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ప్రయాణం అందిస్తున్నట్లు ప్రకటించారు .



# యూరియా యాప్ తొలగించాల్సిందే

- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల ప్రశాంత్ రెడ్డి

మిగతాది 2లో



# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,జూన్18 :** ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు.

మిగతాద్ది 2 లో

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి
హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్‌ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

మొదటిపేజీ తరువాయి
ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఉన్న ప్రయివేటు కంపెనీలు తరలి వెళ్లే పరిస్థితి వచ్చి ఎక్కడా ఉద్యోగ కల్పన జరగడకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రతి రెండేళ్లకోసారి పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక అనవాయితీగా ఉండేది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలల కావొస్తున్నా ఒక్క పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు. విద్యారంగాన్ని సైతం నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. ఇప్పటి వరకు ఏ ఒక్క యూనివర్సిటీలో కూడా అధ్యాపక పోస్ట్ లు భర్తీ చేయడం లేదు. ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి అని నోటికొచ్చిన హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్లేట్ ఫిరాయించారని మండిపడ్డారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఉన్నత విద్యావంతుడు నిరుద్యోగ యువత సమస్యలు నిత్యం వారు పడే కష్టాలు చూసే వ్యక్తి కాబట్టి మీ అందరి కోసం యాప్ ను రూపొందించిన ఉచితంగా మీకు అందించడం నిజంగా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్, ప్రముఖ న్యూరో వైద్యులు నవీన్ ఉన్నారు.

## యూరియా యాప్ తొలగించాల్సిందే

మొదటిపేజీ తరువాయి
యూరియా యాప్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళనకు దిగారు. రైతులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ మంత్రి నేతృత్వంలో జాతీయ రహదారిపై నేతలంతా కలిసి బైఠాయించారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ఉసురు పోసుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త తరహా యూరియా పంపిణీ వ్యవస్థను తీసుకువచ్చిందని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. దుకాణాల్లో లేని యూరియా బస్తాలు యాప్ ద్వారా ఎలా రైతులకు అందుతాయని ప్రశ్నించారు. యాప్ వల్ల గ్రామాల్లో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అందుకే యూరియా యాప్ తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 'యూరియా యాప్ పోవాలి.. రేవంత్ దిగిరావాలి' అంటూ నినాదాలు చేశారు. రైతులకు తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే యూరియా యాప్ తెచ్చి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేసే ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో రైతులకు ఎరువులు సకాలంలో పథకాలు అందించడంతోపాటు రైతు సంక్షేమం కోరిందని గుర్తు చేశారు.

## పార్టీ లైన్ దాటితే క్షమించేది లేదు

మొదటిపేజీ తరువాయి
గురువారం గాంధీ భవన్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరవుతారన్నారు. కామారెడ్డిలో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారని వివరించారు. షబ్బీర్ ఆలీకి నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఆదివారం కమిటీ ముందు హాజరు కావాలని ఆయనకు సూచించామన్నారు. అందుకు షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముందుగా షబ్బీర్ ఆలీ ఇచ్చిన ఫిర్యాదుపై క్రమశిక్షణ కమిటీ చర్చిందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత తమ నిర్ణయం ప్రకటిస్తామని మల్లు రవి వెల్లడించారు. పార్టీ వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన క్రమశిక్షణ కమిటీ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని నేతలకు ఎంపీ మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు. పార్టీ క్రమశిక్షణ చైర్మన్, ఎంపీ మల్లు రవిని కలిసి అన్ని విషయాలు వివరించానని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. నోటీసులపై లిఖిత పూర్వక సమాధానం ఇచ్చానన్నారు. అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆయన్ని కోరినట్లు చెప్పారు. వారం రోజుల్లో అన్ని అంశాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మల్లు రవి తెలిపారని చెప్పారు. కమిటీ ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉండాలని ఆయన సూచించారని వివరించారు.

## నీట్ ఎగ్జామ్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం

మొదటిపేజీ తరువాయి
పరీక్షా రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది నీట్ పరీక్ష కోసం.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కీలక మార్పులను ప్రకటించింది. ఎగ్జామ్ ను మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విద్యార్థులకు అనుకూలంగా మార్చేందుకు ఎన్టీఏ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. గతంలో ఉన్న నిబంధనలను సవరిస్తూ ఈసారి ఎగ్జామ్ టైంను 195 నిమిషాలకు పెంచారు. ఎగ్జామ్ మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు జరగనుంది. ఎగ్జామ్ ప్రారంభానికి ముందు అటెండెన్స్ డాక్యుమెంట్స్ పై సైన్ లు చేయడం, ఇన్విజిలేషన్ లాంఛనాలు పూర్తి చేయడం వంటి పరిపాలనాపరమైన పనుల వల్ల.. విద్యార్థులు తమకు కేటాయించిన రాత సమయాన్ని నష్టపోకూడదనే ఉద్దేశంతో ఎన్టీఏ ఈ అదనపు సమయాన్ని కేటాయించింది. దీనివల్ల అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్ష రాయడంపైనే పూర్తిగా దృష్టి పెట్టవచ్చు. ఎగ్జామ్ రోజున విద్యార్థులకు పూర్తి స్పష్టత, సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా తెచ్చిన ఈ కొత్త నిబంధనలను అభ్యర్థులందరూ గమనించాలని ఎన్టీఏ స్పష్టం చేసింది.

## పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

మొదటిపేజీ తరువాయి
ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

మొదటిపేజీ తరువాయి
ఈ నూతన కార్యాలయంతో తెలంగాణలో పార్టీ విస్తరణకు పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టనున్నారని తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఇప్పటికే రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా జనసైనికులు తరలి వస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం కేంద్రంగా మారనుందనే ప్రచారం సాగుతోంది. ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు తర్వాత.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, చేరికలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

మొదటిపేజీ తరువాయి
ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ,
తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.
ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. దీనివల్ల అసలు వ్యక్తులు ఎవరో గుర్తించడం దర్యాప్తు అధికారులకు కష్టంగా మారుతోంది. ఈ ఫీచర్ల వల్లే నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేసి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దోపిడీ, ఉగ్రదాడులు, మోసాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోందని, ఫలితంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతోందని ఆరోపించింది. పిల్లలపై లైంగిక దాడుల వంటి దృశ్యాలను ఈ యాప్ గ్రూప్‌ల్లో విపరీతంగా షేర్ చేస్తున్నట్లు తెలిపింది. సైబర్ నేరగాళ్లు ఈ వేదికపై నకిలీ ఖాతాలను సృష్టించి.. ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని మండిపడింది. ఈ మెసేజింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దుర్వినియోగంపై ఇటీవలి కాలంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదులు పెరిగినట్లు పేర్కొంది. హ్యాకర్ గ్రూపులు కూడా ఈ టెలిగ్రామ్ ఛానళ్లను ఉపయోగించి పెద్ద ఎత్తున డేటా చౌర్యానికి పాల్పడుతున్నట్లు కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అంతేగాక, యూజర్ల వ్యక్తిగత డేటా అయిన మొబైల్ నంబర్లు, ఆధార్ వివరాలు, ఇతర సున్నితర సమాచారాన్ని యాక్సెస్ చేసేలా టెలిగ్రామ్ బాట్స్ పనిచేస్తుండటంపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మాధ్యమంలో పైరసీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, కాపీరైట్ కంటెంట్ కూడా ప్రసారమవుతున్న విషయాన్ని కేంద్రం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.

## వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి
రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ- జీ ఆర్‌ఏఎం జీ పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

మొదటిపేజీ తరువాయి
తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని
రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధులను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.
దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ



సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో జరగబోయే మొహర్రం వేడుకల సందర్భంగా, 9వ రోజున నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కోరగా.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, తప్పకుండా హాజరవుతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ గౌరవ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా, మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ఉన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం జూన్ 19, 2026

# ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

# యూట్యూబ్ ఛానల్ రీచ్ తగ్గిందా!

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ యూట్యూబ్ ఛానల్ రీచ్ తగ్గిందా అంటే అవును అనే సమాధానం వస్తుంది.ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ తన అధికారిక యూట్యూబ్ ఛానల్ రీచ్ మరియు వ్యూస్ తగ్గాయని స్వయంగా ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ 2026 నాటి తాజా సమాచారం ప్రకారం, ప్రస్తుత ప్రభుత్వాలు మరియు కొన్ని శక్తులు తన గొంతును నొక్కేందుకు, తన ఛానల్ వ్యూస్ తగ్గించేలా కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే, ఇటీవల జరిగిన కొన్ని రాజకీయ వివాదాల వల్ల ఆయన ఛానల్‌కు సబ్ స్క్రైబర్స్ సంఖ్య పెరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు.ఈ విషయానికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు తాజా గణాంకాలు క్రింద ఇవ్వబడ్డాయి.

**వివాదం మరియు రీచ్ తగ్గడానికి గల కారణాలు**

▪ **పవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి అమిత్ షాల భేటీపై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి.

**పోలీస్ కేసులు - ట్రోలింగ్**

ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై ఆంధ్రప్రదేశ్‌లో కేసులు నమోదు కావడమే కాకుండా, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ జరిగింది.

**ప్రభుత్వాల అణచివేత ఆరోపణలు**

డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా తన వీడియోల రీచ్‌ను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన జర్నలిస్టుల సమావేశంలో ఆరోపించారు. తన ఛానల్ పూర్తిగా తొలగించబడినా తాను భయపడనని స్పష్టం చేశారు.

**ప్రస్తుత యూట్యూబ్ ఛానల్ గణాంకాలు**

జూన్ 2026 నాటికి VidIQ ఛానల్ గణాంకాల ప్రకారం ప్రస్తుత పరిస్థితి ఇలా ఉంది.

**మొత్తం సబ్‌స్క్రైబర్స్**

ఆయన అధికారిక యూట్యూబ్ ఛానల్ ప్రస్తుతం 1.11 మిలియన్ల అంటే 11 లక్షల పైగా సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది.

**నెలవారీ వ్యూస్**

గత 30 రోజుల్లో ఈ ఛానల్ దాదాపు 9.26 మిలియన్ల (92 లక్షల పైగా) వ్యూస్ సాధించింది. కారణం పవన్ కళ్యాణ్ పై వీడియో వివాదం.

**సబ్ స్క్రైబర్ ల పెరుగుదల**

ప్రస్తుతం తన ఛానల్ సబ్ స్క్రైబర్ లు నిలకడగా ఉన్నట్టు కనిపిస్తున్నా.. అధిక సంఖ్యలో సబ్ స్క్రైబర్ లు తొలగిపోయినట్లుగా గణాంకాలు తెలుపుతున్నాయి.

పవన్ కళ్యాణ్ వివాదం సమయంలో తాత్కాలిక ఆకర్షణలో కొందరు నాగేశ్వర్ యూట్యూబ్ ఛానల్ ను సబ్ స్క్రిబ్ చేయడంతో సంఖ్య నిలకడగా ఉన్నట్టు కనిపిస్తుంది.

**వివాదాలు మరియు ట్రోలింగ్ జరిగిన సమయంలో కొంతమంది కొత్త సబ్‌స్క్రైబర్లు యాడ్ అయినట్లు ఆయన తెలిపారు. కాబట్టి, సాంకేతికంగా ఛానల్ సబ్ స్క్రైబర్ లు స్థిరంగా ఉన్నప్పటికీ, ఆయన తాజా వీడియోల యొక్క ఆర్గానిక్ రీచ్ మరియు వ్యూస్ గణనీయంగా తగ్గాయన్నది ఆయన ప్రధాన ఆందోళన.**

**ప్రొఫెసర్ నాగేశ్వర్ వివాదాస్పద వైఖరికి కారణం ఏమిటి?**

తెలంగాణ ఉద్యమ సమయంలో కమ్యూనిస్టు అర్బన్ నక్సలైట్ లు ప్రగతిశీల భావాలు ఉన్నట్టుగా చెప్పుకునే వ్యక్తులు శక్తులు కేసిఆర్ టిఆర్ఎస్ వెంట నడిచారు.
ప్రజల్లో బలమైన తెలంగాణ ఏర్పాటు ఆకాంక్ష ఉన్నప్పుడు ఇదంతా మా కమ్యూనిస్టుల కృషి ఫలితమేనని పొంగిపోయారు.
ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత టి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ఈ కమ్యూనిస్టు శక్తులను దూరం పెట్టాడు. తనకు నచ్చిన కమ్యూనిస్టు వ్యక్తులను ఆదరించాడు.

▪ **కెసిఆర్ నిరాదరణను జీర్ణించుకోలేని ఈ కమ్యూనిస్టు శక్తులు టి ఆర్ ఎస్ పట్ల నిరసనను వ్యక్తం చేయడం ప్రారంభించారు.**

అదే సమయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న బండి సంజయ్ దూకుడుగా పాదయాత్ర ప్రారంభించి తీవ్రమైన విమర్శలు చేయడంతో తెలంగాణలో బిజెపి కార్యకర్తలు క్యాడర్ బలంగా ఎదగడం ప్రారంభమైంది.

▪ **బిజెపి ని తమ శత్రువుగా భావించే ఈ కుహనా సెక్యులర్ కమ్యూనిస్టులు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ వైపు కదలడం ప్రారంభించారు.**

మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్య కేంద్రంగా ఈ కమ్యూనిస్టు శక్తులు కాంగ్రెస్ వెనకాల చేరడం అప్పుడే ప్రారంభమైంది.
గాది ఇన్నయ్య ఢిల్లీ వెళ్లి రాహుల్గాంధీని కలిసి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పెద్దలతో కలిసి, కొన్ని రోజులు ఢిల్లీలో క్యాంపు వేసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఏమి చేయాలి అంటూ వ్యూహాలు పన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గద్దర్ పట్ల ఆరాధన పెరిగేలా నంది అవార్డ్స్ స్థానంలో, గద్దర్ అవార్డ్స్ ప్రవేశపెట్టారు.

▪ **తరువాత మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్య వ్యవహార శైలి పట్ల ఎన్ఐఏ దృష్టి సారించింది. అతడి వ్యవహార శైలిని క్షుణ్ణంగా పరిశీలించిన**




**కేంద్ర దర్యాప్తు సంస్థ తగిన సాక్ష్యాధారాలతో కాదే ఇన్నయ్యను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించింది.**

ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టు శక్తులకు మార్గదర్శనం చేయడానికి ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రంగంలోకి దిగాడు.

▪ **అప్పటివరకు సౌమ్యుడిగా, మేధావి గా గుర్తింపు తెచ్చుకున్న నాగేశ్వర్ ఆధారాలు లేని ఆరోపణలతో వీడియోలు చేయడం ప్రారంభించాడు.తన ముసుగు తీసివేసి పచ్చి కమ్యూనిస్టు అవతారం ఎత్తాడు.సనాతన హైందవ భావజాలాన్ని వ్యతిరేకించడం ప్రారంభించాడు.**

ఈ కమ్యూనిస్టు శక్తులు తెలంగాణలో బండి సంజయ్ ను, ఆంధ్రాలో పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేయడం ప్రారంభించాయి.

▪ **అనుకోకుండా బండి సంజయ్ కొడుకు బండి భగీరథ వారికి ఒక అవకాశం గా దొరికాడు. బండి సంజయ్ కొడుకు భగీరథ చట్ట పరిధిలోకి విచారణ కొరకు తీసుకోబడ్డాడు. దీనితో తమ ప్రచారము సమాప్తమైందని భావించిన ఈ కమ్యూనిస్టు శక్తులు పవన్ కళ్యాణ్ ను ఇంకొక కొత్త టార్గెట్ గా తీసుకొన్నాయి.**

▪ **సాక్ష్యాలు లేని ఆధారాలు లేని ఊహాగానాలతో పవన్ కళ్యాణ్ మరియు అమిత్ షా ల మధ్యన ఏదో రహస్య సమావేశం జరిగింది అని ఒక ఊహాజనిత కల్పిత కథను వీడియో రూపంలో విడుదల చేశాడు నాగేశ్వర్ గారు.**

దీనితో అప్రమత్తమైన సనాతన హైందవ జాతీయ శక్తులు నాగేశ్వర్ ఆలోచనను పసిగట్టాయి, వ్యతిరేకించడం ప్రారంభించాయి.

▪ **దీనితో ఖంగు తిన్న ప్రొఫెసర్ నాగేశ్వర్ మరింత అయోమయానికి గురై ఏమి మాట్లాడుతున్నాడో తెలియని స్థితికి గురయ్యాడు.**

దేశంలో అంతర్గత శత్రువులు బహిర్గత శత్రువులు ఒకటై భారతదేశాన్ని అల్లకల్లోలం చేయడానికి కుట్రలు పన్నుతున్న ఈ క్లిష్ట సమయంలో కమ్యూనిస్టు,సెక్యులర్ శక్తులు కూడా దేశ అంతర్గత భద్రతను సవాలు చేయడం ప్రారంభించాయి.

**అందులో భాగమే ప్రొఫెసర్ నాగేశ్వర్ నాటకాలు**

భారతదేశము అటు కాశ్మీర్ నుండి ఇటు పశ్చిమ బెంగాల్ వరకు సరిహద్దు రాష్ట్రాలలో నెలకొన్న భయంకరమైన అస్థిరతను దృష్టిలో పెట్టుకున్న బిజెపి పశ్చిమ బెంగాల్ ఎన్నికలపై తీవ్రమైన ఫోకస్ చేసింది. విజయం సాధించింది.

▪ **అదే సమయంలో తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పట్టు సడలించింది.**

**ఫోకస్ అంతా పశ్చిమ బెంగాల్ పై పెట్టింది.**

▪ **తెలంగాణలో బిజెపికి పట్టు లేదని బిజెపిని ఇక్కడ తెలంగాణలో అధికారంలోకి రానివ్వమని సిపిఐ, సిపిఎం, అర్బన్ నక్సలైట్, కుహనా ప్రగతిశీల ప్రజాస్వామ్య ఉదారవాద శక్తులుగా భావించుకునే వాళ్లందరూ బిజెపిని మేము నిలువరిస్తావని గంభీరాలు పోయారు.**

▪ **అందులో భాగమే ప్రొఫెసర్ నాగేశ్వర్ నూతన అవతారం ఎత్తడం జరిగింది.**

ఇక్కడ కమ్యూనిస్టు మరియు బిజెపి బలాబలాల గురించి చర్చించే కంటే ముందు, ప్రొఫెసర్ నాగేశ్వర్ కుటిల కపట వీడియోలు,అతని ప్రవర్తన నవతరానికి, యువతరానికి అర్థం కావడం ప్రారంభమైంది. నాగేశ్వర్ పట్ల అసహ్యం కూడా మొదలైంది.

**కమ్యూనిస్టుల, మావోయిస్టుల ఫ్రెంటల్ ఆర్గనైజేషన్ లుగా పనిచేస్తున్న శక్తులు, మీడియాలో ఉన్న కొందరు కమ్యూనిస్టు ప్రాక్సీలు అవాకులు, చెవాకులు మాట్లాడడం ఎక్కువ చేశారు.**

▪ **దానికి దీటుగా జాతీయవాద శక్తులుగా భావించే అన్ని రంగాలలోని వ్యక్తులు కమ్యూనిస్టులకు ప్రొఫెసర్ నాగేశ్వర్ కు వ్యతిరేకంగా గొంతు విప్పి బలంగా జనంలోకి వెళ్లారు.**

▪ **ఈ స్థితిలో ప్రొఫెసర్ నాగేశ్వర్ మారీచుని రూపం లోకానికి తెలిసిపోయింది. నాగేశ్వర పట్ల వ్యతిరేకత ప్రారంభమైంది. అందుకే ప్రొఫెసర్ నాగేశ్వర్ గారి వీడియోలకు వీక్షణలు,వ్యూస్ తగ్గిపోయాయి.**

▪ **పవన్ కళ్యాణ్ ఎపిసోడ్ లో తాత్కాలికంగా కొందరు కొత్తగా నాగేశ్వర్ వీడియోల సబ్ స్క్రైబర్ లుగా చేరినప్పటికీ... అధిక సంఖ్యలో ప్రజలు ప్రొఫెసర్ నాగేశ్వర్ ఛానల్ ను అన్ సబ్ స్క్రైబ్ చేయడం ప్రారంభించారు.**

ప్రొఫెసర్ కె నాగేశ్వర్ వ్యక్తిత్వం పట్ల ప్రజల్లో అనుమానం అసహ్యం ప్రారంభమైంది. అందుకే అతని ఛానల్ లో ఆర్గానిక్ వ్యూస్ తగ్గిపోయాయని గగ్గోలు పెడుతూ ప్రెస్ మీట్ లో ప్రొఫెసర్ నాగేశ్వర్ వాపోవడం ప్రారంభమైంది. నాగేశ్వర్ చివరికి బొద్దింకల సమావేశంలో వీరావేశంతో ప్రసంగించి తనకున్న నిష్పాక్షిక, తటస్థ ఇమేజ్ ను తనకు తానే పలచన చేసుకున్నాడు.
దాని ఫలితమే ప్రొఫెసర్ నాగేశ్వర్ వీడియో ఛానల్ మెల్లమెల్లగా ప్రజాదరణ కోల్పోతున్నది

▪ **భారతదేశంలోని జెన్ జి తరం యొక్క ఆలోచనను పసిగట్టడంలో కమ్యూనిస్టు సెక్యులర్ శక్తులు విఫలమయ్యాయి. వారికి ఆ గమనింపు ఉంటే పశ్చిమ బెంగాల్లో అస్సాంలో బిజెపి గెలుపును చూసి అర్థం చేసుకోవాలి.**

తెలంగాణలో కూడా నూతన తరం సనాతన హైందవ జాతీయ భావాల పట్ల ప్రభలంగా ఆకర్షించబడుతున్నారు, ఉప్పెనగా కదులుతున్నారు.ఇదే జెన్ జి తరం.
నేపాల్ లో శ్రీలంకలో బంగ్లాదేశ్ లో జరిగిన తిరుగుబాట్లు మాదిరిగా భారతదేశంలో కూడా ఒక కృత్రిమ తిరుగుబాటును సృష్టించడానికి అమెరికాలో పుట్టిన బొద్దింకల జనతా పార్టీ కి ఎన్ని బద్దలు కట్టినా ఉపయోగం లేదు.

▪ **ఈ విషయం భారతీయులకు స్పష్టంగా తెలుసు.**

**కానీ కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి గజ్జె కట్టి వీధుల్లో గంతులు వేస్తున్న ఈ శక్తులకు సమాధి కట్టడానికి నూతన తరం సిద్ధమైంది.**

తెలంగాణ లాంటి రాష్ట్రాలలో కూడా జెన్ జి తరం గొంతు విప్పుతున్నది, తల ఎత్తుతున్నది.అందుకే ప్రొఫెసర్ కె నాగేశ్వర్ చిలుక పలుకుల కపట వీడియోలకు ఆదరణ తగ్గుతున్నది. అది ఇంకా తగ్గుతుంది.
కాలం చెల్లిన కమ్యూనిస్టు భావజాలం ఎప్పుడో చచ్చిపోయింది. ఇప్పుడు మనం పీలుస్తున్నది కమ్యూనిస్టు శవం తాలూకు కంపు మాత్రమే.
ఆ వాసన రాకుండా భారతీయులు సమూలంగా కమ్యూనిస్టు శవ కంపును కడిగి వేస్తారు.
తనకు తాను మేధావిగా భావించుకునే ప్రొఫెసర్ కె.నాగేశ్వర కు జ్ఞానోదయం కలగాలని కోరుకుందాం.

## మీరు ఇచ్చిన సమాచారాన్ని వార్తా కథనంగా విస్తరించి ఇలా రాయవచ్చు:

**సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం.. గన్‌పార్క్ వద్ద పోలీసుల అరెస్టులు**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, జూన్ 18:**
రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన "ఛలో హైదరాబాద్" కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. గన్‌పార్క్ నుంచి సచివాలయాన్ని ముట్టడించేందుకు బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులు ముందుగా గన్‌పార్క్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల సాక్షిగా జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించినప్పటికీ, రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని అన్నారు. "తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు" అనే నినాదంతో ఉద్యమంలో పాల్గొన్న పాత్రికేయులను పాలకులు నిర్లక్ష్యం చేయడం



అన్యాయమని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ప్రభుత్వ ప్రకటనల బిల్లులు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రకటనల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు అందించాలని, గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ఆర్ఎన్ఐ, పీఆర్‌జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన క్రమబద్ధమైన పత్రికలను ప్రభుత్వ ఎంపానల్‌మెంట్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని, ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం అమలు చేయాలని కోరారు. అలాగే 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం జర్నలిస్టులు గన్‌పార్క్ నుంచి సచివాలయం వైపు భారీ ర్యాలీగా బయలుదేరగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను పంజాగుట్ట, ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వ్యతిరేకంగా జర్నలిస్టులు నినాదాలు చేస్తూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికీ పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, కుడితాడు బాపురావు, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే. పాండురంగారావు, పద్మనాభరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు మరియు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కాకతీయ జూ పార్క్‌లో పక్షుల ఎన్‌క్లోజర్, అంతర్గత సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

▪ **రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

▪ **వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, కలెక్టర్, అధికారులు**

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూన్ 18**
హనుమకొండ నగరంలోని కాకతీయ జూ పార్క్‌లో రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పక్షుల ఎన్‌క్లోజర్‌తో పాటు అంతర్గత సీసీ రోడ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వనమహోత్సవ కార్యక్రమం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జూపార్క్ నుండి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) బీ. లావణ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కాకతీయ జూ పార్క్ ప్రాంగణంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, డీఎఫ్ఓ లావణ్య మొక్కలు నాటి నీళ్లు పోశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది వనమహోత్సవం కింద 18,17,400 మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటడం జరుగుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పచ్చదనం పెంపుతో భావితరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. కాకతీయ జూ పార్క్‌లో ఏర్పాటు చేసిన పక్షుల ఎన్‌క్లోజర్ సందర్శకులకు ఆకర్షణీయంగా ఉండటంతో పాటు వివిధ జాతుల పక్షుల సంరక్షణకు దోహదపడుతుందని, అంతర్గత సీసీ రోడ్లు పార్క్‌లో సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మయూరి, సెక్షన్ అధికారి శివకుమార్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు శ్యాంసుందర్, నాగేశ్వరరావు, పలువురు విద్యార్థులు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి



మున్సిపల్ కార్మికుల హక్కుల సాధనకై 2 రోజుల దీక్ష

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించడంతో పాటు పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట రెండు రోజుల నిరసన దీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. దీక్షలను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, విధుల్లో ఉన్నప్పుడు మరణించిన లేదా 60 ఏళ్లు దాటిన కార్మికుల స్థానాల్లో వారి వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ వంటి కార్మిక సంక్షేమ చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల న్యాయమైన హక్కులు, వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సరిపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి దొబ్బల లచ్చయ్య, ఉపాధ్యక్షులు సుంకపాక పర్శయ్య, సావనపల్లి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, ఎండి అజ్జు, బొడ్డు శ్రీనివాస్, గాజుల వజ్రమ్మ, వావిలాల లక్ష్మి, పుప్పాల మమత, వావిలాల రాధతో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

## జోగిపేట లో నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీకాంత్ కు శుభాకాంక్షలు



-కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యూత్ నాయకులు చోటు ఖాన్

**కరపత్రం ప్రతినిధి అందోలు ( జూన్ 18)**

సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టనంలో నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎస్సై శ్రీకాంత్ ను కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యూత్ నాయకులు చోటు ఖాన్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మాల వేసి శాలువాతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఫ్రోస్ పాషా, నవీన్,జయంత్ పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయ హుండీ ఆదాయం 1.70 కోట్లు





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ హుండీల లెక్కింపు గురువారం భీమేశ్వర సదన్‌లోని పార్కింగ్ ప్రాంగణంలో నిర్వహించారు. గత 28 రోజుల హుండీ ఆదాయం లెక్కించగా రూ.1,70,65,200 నగదు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా భక్తులు సమర్పించిన కానుకల్లో 80.500 గ్రాముల బంగారం, 7.400 కిలోల వెండి లభించినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించగా, ఆలయ సిబ్బంది, పర్యవేక్షకులు, పోలీసు సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## నేడు నెల్లూరు గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు రానున్న నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నెల్లూరు గ్రామ సర్పంచ్ రంగారెడ్డి

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూన్ 18**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామంలో నేడు ఉదయం 10 గంటలకు నెల్లూరు గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల కు శ్రీకారం చుట్టునున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొంటున్నారని నెల్లూరు గ్రామ సర్పంచ్ రంగారెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామ ప్రజలఅందరం కలిసి మెలిసి ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాజకీయం చేయడం అంటే స్వార్థపర రాజకీయాలు చేయకండి గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే రాజకీయ నాయకులం కలిసి మెలిసి ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలియజేశారు నేడు నెల్లూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి రావడం జరుగుతుందని వెల్దుర్తి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సరైన సమయాలలో హాజరై నెల్లూరులో నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరికీ పత్రిక ముఖంగా తెలియజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# నెల్లూరు బస్వాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

- నిరుపేద ప్రజలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదలకు అండ దండలుగా నిలిచే కాంగ్రెస్ పార్టీ.
- సొంత ఇంటి నిర్మాణాన్ని ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది.
- రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసే ప్రయత్నంలోనే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూన్ 18**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ వెల్దుర్తి మండల పరిధిలోని నెల్లూరు బస్వాపూర్ గ్రామాలలో గురువారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పార్టీని ఆయనతెలియజేశారు అలనాటి నుండి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ప్రత్యేక తెలంగాణను కూడా కాంగ్రెస్ అధిష్టానం మేరకే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు జరిగిందని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ చెరువుతో నేప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఏ ఒక్క నిరుపేదకు ఇండ్లు ఇవ్వలేని గత బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన చేశారు తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన మూడవసారి అనంతరం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే తాము చేసినటువంటి వాగ్దానాలను ఒకటి ఒకటిగా నెరవేర్చి దశలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ప్రస్తుత పరిపాలన కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు కాంగ్రెస్ పార్టీపై దురుసుగా వ్యవహరించడం సమంజసం కాదని అలాంటి ఆరోపణలను ప్రతిపక్ష నాయకులు మానుకోవాలని నేటి సమాజంలో కాంగ్రెస్ పార్టీ ఏమి చేయాలో అనే ఆలోచనలను తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగుతుందని అలాంటి పరిపాలన చూడలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీపై ఎనలేని ఆరోపణలు చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ గత పరిపాలనలో చేసినటువంటి అరాచనేకమైన రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నో అక్రమ ఆస్తులు సంపాదించుకున్న గత ప్రభుత్వ నాయకులు గత ప్రభుత్వ నాయకులు వాటిని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీపై లేని పోనీ ఆరోపణలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదువ పట్టించడం సమంజసం కాదు అని మీ 10 సంవత్సరాల పరిపాలనలో మీరు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేశారు అని పత్రిక ముఖంగా ప్రశ్నిస్తున్నానని ఆయన మండిపడ్డారు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు అడ్డుపడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సూటి పోటీ మాటలను మానుకొని ఉండాలని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు అడ్డు తగలకుండా లేనిపోని ఆరోపణలు మానుకోవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండలం మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి తలారి మల్లేష్ మాజీ సొసైటీ సభ్యులు పోతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నంబూద్రి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నాలాచెరువు శాఖ గౌడ్ ఎద్దులపల్లి మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్ అందుగులపల్లి సర్పంచ్ మహమ్మద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జితయ్య గారి కృష్ణ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు నిరంజన్ రెడ్డి అంజిరెడ్డి హస్తాల్పూర్ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య లక్ష్మీనారాయణ పలు గ్రామాల సర్పంచులు బంజరవి ఎలుకపల్లి సర్పంచ్ శివలింగం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శిబలరామారెడ్డి నీ సన్మానించిన బిజెపి కార్యకర్త హనుమాద్రి శ్రీధర్ గౌడ్

ప్రభుత్వ అధికారులకు స్థానాచలనం తప్పదు

వెల్దుర్తి పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ అనుసంధానంలో ఎన్నో అభివృద్ధి పనులకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన బలరామరెడ్డి

తన సేవలను వెల్దుర్తి గ్రామ ప్రజలు మర్చిపోరు అని తెలిపిన బిజెపి సీనియర్ కార్యకర్త హనుమాద్రి శ్రీధర్ గౌడ్



**కరపత్రం ప్రతినిది, వెల్దుర్తి మాసాయిపేట జూన్ 18**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యదర్శిగా తన నిధులను ఎంతో చాకచక్యంగా నిర్వహించిన అతను బదిలీ లో భాగంగా బదిలీ అవ్వడం తమకు ఎంతో తీరని లోటని గురువారం నాడు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో అతన్ని ఘనంగా వీడ్కోల సన్మానాన్ని నిర్వహించామని బిజెపి సీనియర్ కార్యకర్త హనుమాద్రి శ్రీధర్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శి పదవీకాలంలో వెల్దుర్తి పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు అతను వెల్దుర్తి పట్టణ కేంద్రంలోని ఎటువంటి సమస్యలు ఉన్న వారికి తెలిపిన వెంటనే అతి తొందరగా స్పందించి గ్రామ ప్రజల సమస్యలను తీర్చే వారని తాను ప్రజల సేవలు కోరే మంచి మనసత్వం ఉన్న మహానుభావుడని ఆయన లాంటి కార్యదర్శులు ప్రతి గ్రామంలో ఉంటే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అలాంటి ఆయన బదిలీపై సికింద్రాపూర్ గ్రామానికి వెళ్లారని తన స్థానంలో అందరికీ సుపరిచితుడైనటువంటి వెల్దుర్తి మండలం బండ పోసానిపల్లి గ్రామానికి చెందిన అందరికీ సుపరిచితుడు అయినటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ వెల్దుర్తి పట్టణ కార్యదర్శిగా పదవిబాధ్యతలను చేపట్టారని తాను వెల్దుర్తి మండల కేంద్రంలోని చదువును అభ్యసించిన ఆయన వెల్దుర్తి పట్టణ గ్రామపంచాయతీ కార్యదర్శులు చేపట్టిన ఆయన కూడా రానున్న రోజుల్లో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లాలని గ్రామ పట్టణ ప్రజలు ఎవరైనా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రామపంచాయతీ తరఫునుండి తాను తనకు తగినంత సహాయ సహకారాలతో వెల్దుర్తి మండల కేంద్రాన్ని అభివృద్ధి దశలోకి తీసుకు వెళ్లే విధంగానే తన విధులను నిర్వహించాలని పత్రిక ముఖంగా కోరడం జరుగుతుందని వారు తెలియజేశారు వెల్దుర్తి పట్టణ ప్రజల సహాయ సహకారాలు ఎల్లవేళలా వారికి ఉంటాయని ముఖ్యంగా వెల్దుర్తిమండల కేంద్రంలో ఉన్న సమస్యలపై ఆరా తీసి తాను వెల్దుర్తి పట్టణ ప్రజల సమస్యలను తీర్చాలని వారు తెలియజేశారు వారికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎటువంటి అవకత గల సమస్యలకు తాగు ఇవ్వకుండా తాను విధులను నిర్వహించాలి అలా నిర్వహిస్తేనే గ్రామ అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు.

# సేవా పథంలో యువతకు ఆదర్శం..

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూన్ 18:**

సమాజ సేవలోనే పరమార్థం దాగి ఉందని, నేటి యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలగుంట రాజేశం పిలుపునిచ్చారు. అంతర్గాం మండల కేంద్రంలో ఆలగుంట రాజేశం జన్మదిన వేడుకలను యువనాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా, అర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఆలగుంట రాజేశం జన్మదినాన్ని పురస్కరించుకొని అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 30 మంది యువనాయకులు, కార్యకర్తలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ రక్తాన్ని సృష్టించలేమని, ప్రాణాపాయంలో ఉన్న ఒకరిని



కాపాడటానికి రక్తదానం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ఒక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. తన జన్మదినం రోజు యువకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆస్పత్రి లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రామగుండంలోని తబిత బాలల సంరక్షణ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ పిల్లల మధ్య ఆలకుంట రాజేశం కేక్ కట్ చేసి, వారికి స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఆ తర్వాత పిల్లలతో కలిసి కూర్చొని భోజనం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు, పిల్లలు రాజేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హంగూ ఆర్భాటాలకు పోకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా రక్తదానం, అన్నదానం వంటి కార్యక్రమాలతో పుట్టినరోజు జరుపుకోవడం ద్వారా ఆలగుంట రాజేశం నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని తోటి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొబ్బల తరుణ్ కుమార్, ఒల్లెపు సాయికుమార్, అలకుంట సంజీవ్, బానాల రాజేష్, వీదండుగుల రఘు, కార్తిక్ నాయక్, దరంగుల రాజ్‌కుమార్, వరప్రసాద్, దొబ్బల వంశీ, లక్ష్మీనారాయణ, నంద ,పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక యువత, వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య

-సంగారెడ్డి జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణి

**కరపత్రం ప్రతినిధి అందోలు (జూన్ 18)**

2026-27 విద్యా సంవత్సరానికి గాను సంగారెడ్డి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణి ఆదేశాలు జారీ చేశారు.వివిధ జర్నలిస్టు సంఘాల వినతి మేరకు (ఎల్ ఆర్.నం.1877/బి1/2026) ఈనెల 16వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులను జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలకు, జర్నలిస్టు సంఘాల నాయకులకు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు పంపించారు.ఈ సందర్భంగా డీఈఓ రోహిణి మాట్లాడుతూ.. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్నదే మా లక్ష్యం. పాఠశాలల యాజమాన్యాలు సహృదయంతో సహకరించాలని కోరారు. ఉచిత విద్య కల్పనలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మండల విద్యాధికారులను



సంప్రదించవచ్చు. ఇది జర్నలిస్టు సమాజానికి అందించే ప్రోత్సాహం" అని పేర్కొన్నారు.